# దేవగౌడ చేసిన దగాతో వెయ్యి కోట్లు గోవిందా!

తెలిసి చేశాడో, తెలియక చేశాడో తెలియదు కాని - ప్రధాన మంత్రి దేవగౌడ పుణ్యమా అని దేశంలోని లక్షలాది ఇన్వెస్టర్లు వెయ్యి కోట్ల రూపాయల వరకు నష్ట పోయారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ పారిశ్రామిక వేత్తల సమావేశానికి వెళ్లేలోగా షేర్ మార్కెట్‌కు లాభం చేకూర్చే ప్యాకేజి ఒకటి ప్రకటిస్తానని పదేపదే చెప్పి ఇన్వెస్టర్లను దగా చేశారాయన. దిగజారి పోతున్న ఇండెక్స్ తిరిగి పెరగడానికి ఆ ప్రకటన తోడ్పడింది. ఎన్నో ఆశలు రేకెత్తించింది. బుల్ ఆపరేటర్లు రెండు వారాలపాటు విస్తృతంగా తమ కార్యక్రమాలు నిర్వహించారు. షేర్ల ధరలు బాగా పెరిగాయి. కాని చివరికి వచ్చే సరికి ఈ ప్రకటన వట్టి మోసం అని తేలిపోయింది. పెరిగిన ఇండెక్స్ ఘోరంగా పతనమైంది. షేర్ల ధరలు పెరిగినట్లే పెరిగి పాతాళానికి పడిపోయాయి.

పోయిన వారం సెటిల్‌మెంట్ సమయానికి ఎస్‌బిఐ షేర్ రు.318లు వుండింది; ఇప్పుడది రు.253లు. రిలయన్స్ షేర్ ధర 286 నుంచి రు.251కి పడిపోయింది. అన్ని ప్రధాన షేర్ల పరిస్థితీ ఇంతే. ఒక్కొక్క షేర్‌పైన 30 నుంచి 50వరకు నష్టపోయారు. దీని మొత్తం విలువ వేయికోట్లకు పైమాటే. దీనికి కారణం ప్రధాని ప్రకటించిన ప్యాకేజి వార్త. 1992లో హర్షద్ మెహతా జరిపిన స్కాం కంటే ఘోరమైన దగా ఇది. దేశ ప్రధాని అంతటివాడే విలువలేని మాటలు చెప్పి, మోసం చేస్తే ప్రజలు ఏమైపోవాలి? దావోస్‌కు వెళ్లేలోగా వరాలు ప్రకటిస్తానని చెప్పిన ఆయన - అక్కడికి వెళ్లి తిరిగి వచ్చేసిన తర్వాత సైతం ఆ వూసే ఎత్తడం లేదు. ఫిబ్రవరి 20తేది లోపల - బడ్జెట్‌కు ముందుగా కొన్ని వరాలు ఇస్తానని ఇప్పుడు తాజాగా చెప్తున్నాడు. ఆయన మాటలు నమ్మేవాళ్లు దేశంలో ఎవరూ లేరు.

దీన్ని ప్యాకేజి స్కాం అని పిలవవచ్చు. దీనిపై విచారణ జరిపించ గల్గితే - ఈ దగాకు సూత్రధారు లెవరో, దాని వల్ల బాగుపడిన వారెవరో తెలుస్తుంది.

## ప్రతి క్షణమూ ధరల చలనమే

షేర్ మార్కెట్ ధరల విషయంలో సెబి తన పట్టు పూర్తిగా కోల్పోయింది. క్షణక్షణం మారిపోతున్నాయి షేర్ల ధరలు. ఎన్ఎస్ఇ కంప్యూటర్ల ముందు కూర్చుని, గుర్లప్పగించి చూస్తూ, తల త్రిప్పకుండా పరిస్థితి గమనించే వారికి మాత్రమే షేర్ల వ్యాపారం అచ్చి వచ్చేట్లుంది. అంత జాగ్రత్తగా పరిశీలించినా కొనుగోళ్లు, అమ్మకాల తీరు ఒక్కొక్కసారి అర్థం కావడం లేదు. బ్లూచిప్ కంపెనీల విషయంలో ఈ మాయ అధికంగా వుంది. ఇన్వెస్టర్లు వళ్లు దగ్గర పెట్టుకొని ప్రవర్తించకుంటే నిండా మునిగి పోవడం ఖాయం.

> **షేర్‌లోకం ✵ డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్**
>
> ప్రధాన మంత్రి మోసం హర్షద్ మెహతాకు ఏమాత్రం తీసిపోయేది కాదు!

## విదేశీయులకు వడ్డీ వ్యాపారం

విదేశీ మ్యూచువల్ ఫండ్‌లు దేశంలో అప్పుల మార్కెట్‌లో ప్రవేశించడానికి అనుమతి ఇచ్చారు ఆర్థిక మంత్రి శ్రీ చిదంబరం. తాత్కాలికంగా విదేశీ మారక ద్రవ్యం నిల్వలు పెంచుకోవడానికి ఈ పొరపాటు పని తెలిసి చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. ఇది విదేశీయుల దోపిడీకి దారి తీస్తుంది.

అమెరికన్ మార్కెట్‌లో 5శాతం వడ్డీకి కావలసినంత డబ్బు దొరుకుతుంది. ఈ కంపెనీలు అక్కడ దాన్ని సేకరించి, ఇక్కడ 14.5 నుంచి 16.5శాతానికి మన పారిశ్రామికులకు ఇస్తాయి. టాటాలు, బిర్లాలు సైతం వీరి వద్ద అప్పులు చేయాలి.

విదేశీ సంస్థలకు 10శాతం పైన ఆదాయం వస్తే చాలా పెద్ద లాభం క్రింద లెక్క. ఈ అప్పులను అనుమతిస్తే వారు డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ మానేసి, అప్పులిచ్చు కొంటూ కాబూలీవాలాల వలె గడిపేస్తారు.

ఇది చాలదన్నట్లు కంపెనీల స్వాధీనానికి సైతం విదేశీ సంస్థలకు అవకాశం ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. కొత్త టేకోవర్ రూల్సు ప్రకారం చిన్న కంపెనీలు విదేశీయుల చేతిలోకి వెళ్లే ప్రమాదం ఏర్పడింది. ఎస్‌బిఐలో విదేశీయుల వాటా 20 నుంచి 24శాతానికి పెంచింది ప్రభుత్వం. ఇప్పుడా 4శాతం అదనపు వాటా కొనుక్కోవడానికి వారు ఆ షేర్ ధరను పడగొడ్తున్నారు. కేవలం రెండు వేల కోట్ల పెట్టుబడి కోసం ఇంత పెద్ద బ్యాంకులో విదేశీయులకు స్థానం ఇవ్వడం అన్యాయం. విదేశీ పెట్టుబడులు ఆర్థికాభివృద్ధికి తోడ్పడే విధంగా వుంటేనే దేశానికి శ్రేయస్సు; అది మన పరిశ్రమలను నాశనం చేసే రీతిలో వుంటే - అరిష్టం.

కొరవ 7 పేజీలో



రెయిన్ క్యాల్‌సైనింగ్ నెల్లూరులో జరిపిన ఇన్వెస్టర్ల సదస్సులో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జగన్మోహన్ రెడ్డి (మధ్యలో)

# అశ్రుతర్పణం

మా తల్లి

## ఆనం అమ్మణ్ణమ్మ గారు

శేష్‌మహల్–రంగమహల్ అధినేత స్వర్గీయ ఆనం రంగారెడ్డి గారి భార్య
నెల్లూరు

2.2.1997 తేది ఆదివారం స్వర్గస్థులైనారు. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, అశ్రుతర్పణం అర్పిస్తున్నాము.



ఆనం అమ్మణ్ణమ్మ

### పెద్దఖర్మ

12.2.1997 తేది బుధవారం 6-1-131/4, పద్మారావ్ నగర్, సికిందరాబాదులోని మా స్వగృహములో జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఆనం గోపాలకృష్ణారెడ్డి — కోడలు : భారతి రెడ్డి

## ★★★★★ జిల్లావార్తలు ★★★★★

# అయ్యోర్ల చూపు బస్సుల పైనైతే పిల్లల సతుకులు చట్టుబండలే కదా?

మన ప్రస్తుత రాష్ట్రపతి బాబూరాజేంద్ర ప్రసాద్; ఆముక్తమాల్యద రచయిత అక్బర్! తెల్లారిపోతున్నట్లు ఈ తెలివి ఎవరిదంటూరా? అర్థ సంవత్సరం పరీక్షల్లో ఈ జవాబులు రాసిన తోటపల్లి గూడూరు హైస్కూలు విద్యార్థులది. అయ్యోర్ల చూపు వచ్చే బస్సు పొయ్యే బస్సు మీద ఉన్నంత కాలం విద్యా ప్రమాణాలు నీటిమూటలే.

### సూళ్లూరుపేట సత్సంగ మందిరం

శ్రీసాయి సత్సంగ మందిరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది. వేనాటి రామచంద్రారెడ్డి గౌరవాధ్యక్షులు, యస్. రవీంద్రరెడ్డి జనరల్ సెక్రటరీ; వి. ఆదినారాయణ మాజీ కమిటి అధ్యక్షులు కె. రాధారెడ్డి గారు, వారి సోదరులు మందిర అభివృద్ధికి చేసిన కృషిని మెచ్చుకొన్నారు.

### అనంతసాగరం తపాలా ఉద్యోగుల ధర్నా

జస్టిస్ తల్వార్ ఇడి కమిటి ఇచ్చిన ఇంటీరియం రిపోర్టును అమలు చెయ్యాలనీ, 97శాతం డిఎను మూలవేతనంలో కలపాలనీ, ఇడి ఉద్యోగుల గ్రాట్యుటిని 6 వేల నుండి రూ.15 వేలకు పెంచాలనీ నినదించారు.



వీధుల విహార కార్యక్రమంలో భాగంగా ఒకచోట పారపట్టి రోడ్డు త్రవ్వుతున్న మునిసిపల్ ఛేర్మన్ ఆనం వివేకానందరెడ్డి; గడ్డపార పట్టిన కౌన్సిలర్ లక్ష్మి కుమారి; వెనుక టోపీలో వున్నది కౌన్సిలర్ సందాని బాష

# మనిషి చర్మమే వలిచేసేట్లున్నారు!

25వ తేది శనివారం రాత్రి వరిగొండలో శ్రీనివాసులు రెడ్డి అనే రైతుకు చెందిన ఆరువేల రూపాయల విలువ చేసే పాడి బర్రెను దొంగలించి చంపి చర్మాన్ని వలిచి తీసుకవెళ్లారు

గ్రామాల్లో మంచీ చెడ్డ, పెద్దా చిన్నా భయం పూర్తిగా అడుగంటి పొయ్యాయి. మనిషి చర్మానికి రేటు పలికే టట్లుంటే నడిరోడ్లో చర్మం వొలిచేటట్లున్నారు.

### 472పక్కా ఇళ్లు

తోటపల్లి గూడూరు మండలంలో చంద్రశేఖర పురానికి 20, కోడూరుకు 80, కోవూరు పాళెంకు 16, చింతోపుకు 30, పొట్లపూడికి 33, మల్లిఖార్జున పురానికి 34, పాపిరెడ్డిపాళానికి 40, వరిగొండకు 40, సాంపేటకు 8, ముంగల దొరువుకు 16, అనంతవరానికి 25, వెంకన్నపాళెంకు 37, సౌత్‌ఆములూరుకు 30, నరుకూరుకు 20, విలుకాని పల్లికి 40 ఇళ్లు కేటాయించినట్లు అధికారిక వర్తమానం.

### కిరోసిన్ అక్రమాలు

తోటపల్లి గూడూరు, ఇందుకూరు పేట మండలాలలో కిరోసిన్ డీలర్లు డిడిలు సకాలంలో కట్టనందు వల్ల జనవరి కోటా 29వరకూ రాలేదు. పిటి రంగరాజన్ వాళ్లు సరఫరాకు పిట ముళ్లు వేస్తున్నారని డీలర్ల మాట. బ్లాకులో లీటరు రు.12/-లు; సామాన్యుడి బ్రతుకు బండలైపోయింది. యం.ఆర్.ఓలు తగిన చర్యలు తీసుకొంటారా?

### రైతు నెత్తిన కెపాసిటర్ల భారం

కెపాసిటర్లు లేకపోతే మోటారకు కొరవ 7 పేజీలో

# వ్యాక్సిన్లూ మ్రింగేస్తున్న వెంకటగిరి డాక్టరు!

వెంకటగిరి డాక్టర్ కృష్ణయ్య నర్సులను వేధించడమే కాక మందులు మార్కెట్టుకు తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా డాక్టర్ గారూ కుక్కకాటు వాక్సిన్లు కూడా గుటుక్కున మింగేస్తున్నారటనే - మీకి "ఫోబియా" ఎప్పుడు పట్టుకొంది? అవినీతి ఆరోపణల మీద సస్పెండైన అధికారు లందరికీ నిలయం చేసి, మా వెంకటగిరిని "అవినీతి ఆశ్రమం"గా మార్చేశారా అంటూ వ్రాస్తున్నాడు ఒకాయన.

### యం.ఆర్.ఓ.కు అవార్డు

రెవిన్యూ శాఖలో శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి కార్యక్రమాల్లో ఉత్తమ సేవలందించిన తోటపల్లి గూడూరు యం.ఆర్.ఓ. సిహెచ్ పెంచలురెడ్డికి రిపబ్లిక్‌డే పెరేడ్‌లో ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ అందజేశారు.


## కంటిజోళ్ళ నుండి, కాంటాక్ట్ లెన్సెస్ నుండి విముక్తి



ఫైర్ సర్వీసెస్; నావిక-విమాన-పదాతి సైన్య సేవలు; క్రీడా రంగం (ఈత పోటీలు మొదలైనవి) అలాగే వివాహాది సందర్భాలలో నలుగురిలోనూ తిరగాల్సినప్పుడు - ఇలా అనేక సమయాల్లో కంటి జోడు ప్రతిబంధకంగా ఉంటుంది. ఈ ఇబ్బందిని తొలగించటానికే మా ఈ **LASIK, PRK** పద్ధతులు.

- అనుభవమే సర్వస్వము కంటి జోడు లేకుండా జీవితాన్ని అనుభవించండి.
- ఎక్సీమియర్ లేజర్స్‌ను ఉపయోగించిన మా అనుభవాన్ని (ఇంగ్లాండ్‌లో) ఇంతవరకు 4000 మందికి పైగా అందించాం.
- హైదరాబాద్‌లో 5 నెలల సమయంలో 450 మందికి ఈ లేజర్ పద్ధతి ద్వారా కంటి చూపు ఇచ్చాము. ఇండియాలో మేమే మొదటుగా ప్రారంభించిన ఈ విప్లవాత్మక లాసిక్(LASIK) పద్ధతి ద్వారా గరిష్ఠ పరిణామం గల హ్రస్వ దృష్టి(-7.00 నుండి -20.00)ని సరిదిద్ద గలిగాము.
- ఫ్లైయింగ్ స్పాట్ టెక్నాలజీతో అమెరికా (సెకండ్ జనరేషన్) యంత్ర పరికరాలను మేము ఉపయోగిస్తున్నాము.

మరిన్ని వివరాలకు........
✆ 040-216776, 217816

MLC
MAXIVISION
EYE LASER Centre

8-2-269/3/1, Road No.2, Banjara Hills,
Next to Natco House Road Behind :
Annapurna Studios, Hyderabad - 34.
Fax : 040 - 216776



